సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 8 జనవరి 2025 పేజీలు 8





























# కరెంట్ అఫైర్స్

## (ఆంధ్రప్రదేశ్ & తెలంగాణా)

## SSC, RRB, Police, Bank Exams REASONING




TET/DSC బయాలజి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి




క్రీడా అవార్డులు




# 2025 కాలెండర్ పరిస్థితి ఏంటి..?

**"ప్రతి ఏటా జాబ్ కాలెండర్ ఇస్తాము. వేల సంఖ్యలో ఉద్యోగాలు నింపుతాము. జనవరిలో జాబ్ నోటిఫికేషన్, జూన్ లేదా జులై నెలల నుండి పరీక్షలు డిసెంబరుకల్లా ఈ ప్రక్రియ పూర్తి". గత కొన్ని సంవత్సరాలనుంచీ వింటూన్న ఈ వాక్యాలు వినడానికి , చదవటానికి బాగున్నాయి. కానీ ఎంతవరకు ఈ ప్రక్రియ కార్యరూపం దాలుస్తుంది...? మనం నిండా ఆశావాదులం కాబట్టి, అసలు 2025 జాబ్ కాలెండర్ వస్తుందా...? వస్తే ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు..? గ్రూప్-2 పరిస్థితి ఏమిటి...? ఈ విషయాలను చూద్దాము......**



నూతన సంవత్సరం సందర్భంగా వినూత్నంగా ఈ నెల 12వ తేదీన జాబ్ కాలెండర్ వస్తుందని ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఒక జాబ్ కాలెండర్ డ్రాఫ్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. అది ఉద్యోగార్ధుల్లో కొంత ఎటెన్షన్‌కి గురి చేసినప్పటికీ దానిలో గ్రూప్-2 ఉద్యోగాల ప్రస్తావన అనేది లేకపోవడంతో నిజంగా నిరుద్యోగులు నిస్తేజంలో ఉన్నారు. "ప్రతి ఏటా జాబ్ కాలెండర్ ఇస్తాము. అందులో ఉద్యోగాలు నింపుతాము. జనవరిలో జాబ్ నోటిఫికేషన్, జూన్ లేదా జులై నెలల నుండి పరీక్షలు డిసెంబరుకల్లా ఈ ప్రక్రియ పూర్తి". ఈవాక్యాలు వినడానికి, చదవటానికి బాగున్నాయి. కానీ ఎంతవరకు ఈ ప్రక్రియ కార్యరూపం దాలుస్తుంది? మనం నిండా ఆశావాదులం కాబట్టి, అసలు 2025 జాబ్ కాలెండర్ వస్తుందా? వస్తే ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తారు? గ్రూప్-2 పరిస్థితి ఏమిటి? అన్న విషయాలను చూద్దాము.

మన డిప్యూటీ సి.ఎం. పవన్‌కల్యాణ్ గారు అటవీ, పర్యావరణ, పంచాయితీ రాజ్ శాఖల నిర్వహణ తీసుకున్నప్పటి నుండి తరచుగా అటవీ శాఖలో భారీగా ఖాళీలున్నాయి. వీటి భర్తీపై తక్షణం దృష్టి పెడతాం అన్నప్పటినుండి ఖాళీల భర్తీపై ఉద్యోగార్థుల్లో ఆశలు చిగురించడం ప్రారంభమయ్యాయి. అన్నట్లుగానే సర్క్యులర్ అవుతున్న డ్రాఫ్ట్ కాలెండర్‌లో అటవీశాఖకు చెందిన పోస్టులనే ఎక్కువగా చూపిస్తున్నారు. ఇవి కాలెండర్‌లో ఉన్నాయి. మిగిలిన పోస్టులు అరకొరా ఉన్నాయి. ఒక్క గ్రూప్-1 మాత్రం 150 ఉద్యోగాలని బహుశా సుమారుగా ఇచ్చినట్లుగా ఉంది. ఆ అంకె కూడా కరెక్టుగా అనిపించడం లేదు. ఎందుకనిపించడం లేదంటే గ్రూప్-1 మరియు 2లను కలిపి ఒకే సర్వీస్ కింద పరీక్షలను పెట్టమని కమిటి సిఫారసు చేయడం జరిగింది. ఇంకా ఆ కమిటి ఎపిపిఎస్‌సి సంస్కరణకు అనేక సిఫార్సులను చేసింది. ఈ సిఫార్సులు అమలుకి సమయం పడుతుంది. దీనికి తోడుగ్రూప్-1 మరియు గ్రూప్-2లోని ఎగ్జిక్యూటివ్ పోస్టులను యూనిఫైడ్ చేయడం అన్న సిఫారసు సింహభాగం ఉద్యోగార్థులకు నచ్చటం లేదు. దీని వల్ల గ్రూప్-1ని ఎక్కువగా రాసే పట్టణ అభ్యర్థులు మరియు సివిల్స్‌కి ప్రిపేరయ్యే అభ్యర్థులు పోస్టులను కొట్టుకుపోతారు. గ్రామీణ మధ్య తరగతి ఉద్యోగార్థులకు అవి అందని ద్రాక్ష అవుతాయి అనేది వాదన. కనుక గ్రూప్-1 మరియు గ్రూప్-2 కలపడమా? లేదా విడివిడిగా ఇప్పటి పద్ధతినే అవలంబించడమా? అనేది ఇంకా ఒక కొలిక్కి రానందున 150 గ్రూప్-1 పోస్టులను నమ్మాలా? లేదా ? అని సగటు ఉద్యోగార్థి తర్జన భర్జనలు పడుతున్నారు. ఈ 150లో గ్రూప్ వన్ మరియు గ్రూప్-2 కలిపి ఉన్నాయా? ఏమో?

**డ్రాఫ్ట్ జాబ్ కాలెండర్ - 2025 - నిజమా? :**

సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్న జాబ్ కాలెండర్ కేవలం అది డ్రాఫ్ట్ స్థాయిలోనిదే అని నా నమ్మకం. దీనిని పూర్తి స్థాయిలో మనం నమ్మడానికి లేదు. అయితే ఈ నెల 12వ తేదీన ప్రభుత్వం ప్రకటించే 2025 జాబ్ కాలెండర్‌ని బట్టి మనకు ఒక ఐడియా వచ్చే అవకాశం ఉంది. 12వ తేదీన ప్రకటించే జాబ్ కాలెండర్‌లో గ్రూప్-2 పోస్టుల సంఖ్యను కూడా ప్రకటించే అవకాశం ఉన్నది. అసలు ఏజాబ్ కాలెండర్ అయినా దానిలో గ్రూప్-2 పోస్టులు లేకపోతే దానిలో ఎన్ని పోస్టులున్నా నిరుద్యోగులను ఆకర్షించ జాలవు.

డ్రాఫ్ట్ కాలెండర్‌గా హల్‌చల్ చేస్తోన్న పట్టికలో క్లారిటీ లేదు. అయితే కాలెండర్ ఇవ్వడానికి కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. నిరుద్యోగుల పై ప్రభుత్వానికి ఒక కన్సర్న్ ఉన్నట్లు కొంత మేరకు అర్థం అవుతోంది. చూద్దాం జనవరి 12 కాలెండర్ ఉద్యోగాల క్లారిటీని.

**మార్పులు-చేర్పులు జరగడం సహజమే!**

ఫర్ ఎగ్జాంపుల్ గ్రూప్-2కి సంబంధించి ప్రస్తుతపు డ్రాఫ్ట్ కాలెండర్‌లో వివరం లేదు. కానీ జనవరి 12 కాలెండర్‌లో మెన్షన్ చేయవచ్చును. లేదా ప్రస్తుతపు నోటిఫికేషన్‌లోని ఏవేని కొన్ని పోస్టులు, ఏదేని కారణం చేత నింపలేకపోతే వాటిని క్యారీ ఫార్వార్డ్ పోస్టుల కిందన ప్రస్తుత నోటిఫికేషన్‌లో చూపించవచ్చు. ఇంకా 2025 కాలెండర్ నోటిఫికేషన్‌లు వచ్చిన తదుపరి కూడా రిక్రూట్ జరగబోయే వరకు, నోటిఫై చేసిన జాబులను కలపవచ్చును. కనుక టెన్షన్ తీసుకోకండి. జనవరి 12 రాబోయేది కదా! జస్ట్ వెయిట్ సమ్ డేస్.

**సంవత్సరాలు పట్టకపోవచ్చు...**

ఎస్...ఒక్క నోటిఫికేషన్ నింపబడటానికి సగటున ఐదు సంవత్సరాలు కాలం కరిగిపోతోంది. కానీ ప్రస్తుత ప్రభుత్వం అలా కాకుండా కొంత మేరకు యూనిఫామిటీని కొనసాగిస్తూ, జనవరి టు డిశెంబరు లోపు ఒక సంవత్సర కాలం లోపల అన్ని ప్రక్రియలు పూర్తిచేసి జాబ్స్ ఇచ్చే అవకాశం కనబడుతున్నది. కూటమి ప్రభుత్వపు తొలి కాలెండర్ కాబట్టి, కూటమి మానిఫెస్టోలో కాలెండర్ ప్రస్థావన ఉంది కాబట్టి నాకు తెలిసి నిరుద్యోగులు అసంతృప్తి చెందే కాలండర్ అయితే ఇవ్వక పోవచ్చును. గత ప్రభుత్వం ఓటమికి కల అనేక కారణాలలో నిరుద్యోగం కూడా ఒక కారణం కాబట్టి, దీనిని కూటమి ప్రభుత్వం గుర్తించింది కాబట్టి తన పైకి తెచ్చుకోదని నా అభిప్రాయం. ఎన్నో కొన్ని గ్రూప్-2 పోస్టులను కూడా ప్రకటించవచ్చును.

**అభ్యర్థుల్లో వ్యతిరేకత :**

నేను చాలా మంది అభ్యర్థులను అడిగాను. అడగక ముందే అభ్యర్థులు అంటున్నది ఏమంటే, గ్రూప్-1లో గ్రూపు-2 ఎగ్జిక్యూటివ్ పోస్టులు కలపవద్దు. దీనివల్ల ఇంతకుమునుపు మనం చెప్పుకున్నట్లు గ్రామీణ-మధ్యతరగతి ఉద్యోగార్థులు ముఖ్యంగా గ్రూప్స్ ఎగ్జాంకి దూరం అయిపోతారు. ఒకవేళ గ్రూప్-1 మరియు 2 పోస్టులు కలిపితే పెట్టే పరీక్షల్లో డిస్క్రిప్టివ్ మోడ్ కాకుండా, గత ప్రభుత్వం ప్రయత్నించినట్లుగా పేపర్లు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉండాలి. కనీసం సగం పైన పేపర్లు ఆబ్జెక్టివ్ మోడ్‌లో ఉండాలి. అపుడే అందరికీ న్యాయం చేసినట్లు అవుతుంది. నేను చెప్పే ఈ మాట గ్రౌండ్ రియాలిటీ అని ప్రభుత్వం గమనించాలి.

**ఫిబ్రవరి 23, గ్రూప్-2 మెయిన్స్ గురించి :**

ఇంకా ఇంచుమించుగా నెలన్నర కాలం మెయిన్స్‌కు ఉన్నది. భువన భాండాలు బద్దలయినా ప్రిపరేషన్ ఆగవద్దు. నేల కంపించినా మీ లక్ష్యాన్ని వీడవద్దు. లక్షసార్లు నేను చెపుతాను చదవండి అని. ఈ చదువులో ఈ ప్రిపరేషన్‌లో రాటు తేలాలి. వచ్చే 2025 కాలెండర్ ఎలా ఉంటుందో తెలియదు. ఎలాంటి మార్పులు చేస్తారో తెలియదు. కనుక ఈ గ్రూప్-2 లో మీరు ఒడ్డున పడాలి. అది ఎంతగా అంటే ఇక వెనుదిరిగి చూడకూడదు. **ప్రిపరేషన్, కాలం, అవకాశం ఈ మూడు మీ చేతుల్లో ఉన్నాయి.** తెల్లారితే ఒక రోజు మైనస్ అవుతుంది. కనుక ఈ రిక్రూట్‌మెంట్‌లో మీరు వెళ్ళిపోవాలి. లేదంటే **పాతనీటిని తరుముకుంటూ కొత్తనీరు వచ్చేస్తుంది.**

హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



## జనవరి 12న APPSC జాబ్ క్యాలెండర్ విడుదల ..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న APPSC ద్వారా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో కొత్తగా 2686 పోస్టుల భర్తీకి (అధికారికంగా పోస్టుల సంఖ్య ప్రకటించ లేదు) సంబంధించి వివిధ నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు, పాత నోటిఫికేషన్లకు సంబంధించిన రాత పరీక్షల తేదీలు ప్రకటించనున్నారు. ఈ సారి ప్రభుత్వం విడుదల చేయనున్న నోటిఫికేషన్లలో అత్యధికంగా అటవీ శాఖకు చెందిన 814 పోస్టులు ఉన్నట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఈ నోటిఫికేషన్లు విడుదల చేస్తారు.

**వివిధ శాఖలలో పోస్టుల వివరాలు**

- రాబోయే కొత్త నోటిఫికేషన్‌లలో గ్రూప్-1 పోస్టులు 150, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ 100, బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ 691, డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులు290, జూనియర్ కళాశాలలో అధ్యాపక పోస్టులు 47 ప్రధానంగా ఉన్నాయి.
- మిగతా పోస్టుల్లో దివ్యాంగుల సంక్షేమశాఖలో వార్డెన్, గనుల శాఖలో రాయల్టీ ఇన్‌స్పెక్టర్, ఫ్యాక్టరీ సర్వీసెస్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, బీసీ వెల్ఫేర్‌లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, జైళ్ల శాఖలో జూనియర్ అసిస్టెంట్-టైపిస్టు, రవాణా శాఖలో ఏఎంవీఐ (అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) పోస్టుల ఎన్టీఆర్ వర్సిటీలో అసిస్టెంట్ లైబ్రేరియన్, జూనియర్ అసిస్టెంట్ మొదలైనవి ఉన్నాయి.

**వందల పోస్టులు భర్తీకి సిద్ధంగా.....**

- ప్రసుత్తం 100కు పైగా గ్రూప్-1 పోస్టులు.. 200లకు పైగా గ్రూప్-2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. అలాగే.. రహదారులు- భవనాలు, నీటిపారుదల, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, గిరిజనాభివృద్ధి విభాగాల్లో 300లకుపైగా అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు ఆర్థిక శాఖ అనుమతి కోసం నిరీక్షిస్తున్నట్లు సమాచారం. ఆర్థిక శాఖ అనుమతితో ఈ పోస్టులు అన్నింటినీ జాబ్ క్యాలెండర్‌తో కలిపి ఉద్యోగ నియామక ప్రకటనలు జారీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. అలాచేస్తే ఏపీపీఎస్సీ ద్వారానే ఈ ఏడాదిలో 3000 పైగా కీలక ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అవకాశం ఉంది.

**గ్రూప్ పరీక్షల షెడ్యూల్ ...**

- గ్రూప్-2 ప్రధాన పరీక్షలను 2025 ఫిబ్రవరి 23న నిర్వహిస్తారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను 2025 ఏప్రిల్ తర్వాత నిర్వహించే అవకాశం ఉంది. డిప్యూటీ ఈవో, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, NTR వర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లు, ఏఎస్ఓలు, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్లు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లు, టీటీడీలో లెక్చరర్ పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్లు విడుదల చేయగా పరీక్షలన్నీ ఈ ఏడాది జూన్ నెలాఖరులోగా పూర్తి చేసే అవకాశం ఉంది.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




### మొక్కలలో ప్రత్యుత్పత్తి

❍ తమను పోలిన జీవులను ఉత్పత్తి చేయడమనేది జీవులలో ఉండే ముఖ్య లక్షణం.

**ప్రత్యుత్పత్తి :** జనకతరం జీవులనుండి కొత్త పిల్ల జీవులు ఉత్పత్తి కావడాన్ని 'ప్రత్యుత్పత్తి' అంటారు.

**ప్రత్యుత్పత్తి విధానాలు :** (Modes of Reproduction)

❍ చాలా మొక్కలు వేర్లు, కాండాలు, పత్రాలను కలిగి ఉంటాయి. వీటిని మొక్కల్లో శాఖీయ భాగాలు అంటారు. (వెజిటేటివ్ పార్ట్స్)

❍ మొక్కలలో సంతానోత్పత్తి జరుపుకొనే విధానాలను రెండు రకాలుగా వర్గీకరించారు.

1) అలైంగిక ప్రత్యుత్పత్తి (Asexual Reproduction)
2) లైంగిక ప్రత్యుత్పత్తి (Sexual Reproduction)

❍ అలైంగిక ప్రత్యుత్పత్తి విధానంలో మొక్కలు విత్తనాలు లేకుండా కొత్త మొక్కలను ఇస్తాయి. అయితే లైంగిక ప్రత్యుత్పత్తి విధానంలో విత్తనాలు ద్వారా కొత్త మొక్కలను ఇస్తాయి.

**అలైంగిక ప్రత్యుత్పత్తి** (Asexual Reproduction)

❍ అలైంగిక ప్రత్యుత్పత్తిలో విత్తనాల ఉత్పత్తి జరగ కుండానే క్రొత్త మొక్కలు ఏర్పడుతాయి.

**శాఖీయ ప్రత్యుత్పత్తి :**

❍ ఇది వేర్లు, కాండం, పత్రాలు మరియు మొగ్గల నుండి కొత్త మొక్కల ఉత్పత్తి అయ్యే ఒకరకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి విధానం. మొక్క శాఖీయ భాగాలు ద్వారా ప్రత్యుత్పత్తి జరుగుతుంది. కాబట్టి దీనిని శాఖీయ ప్రత్యుత్పత్తి అంటారు.

❍ కణుపుతో కూడిన గులాబీ లేదా సంపెంగ మొక్క యొక్క కత్తిరించిన కొమ్మ భాగాన్ని ఛేదనం అంటారు. (కటింగ్)

❍ కాండం లేదా శాఖపై పత్రం ఏర్పడు భాగమే కణుపు.

❍ ఛేదనాన్ని భూమిలో పాతి, ప్రతిరోజు నీటిని పోసినట్లయిన పెరుగుదల కనిపిస్తుంది. క్రమంగా పత్రాలు, పుష్పకోరకాలు వస్తాయి.

❍ ఈ పుష్ప కోరకాలే కాకుండా, పత్ర గ్రీవాలలో (కణుపు వద్ద పత్రం అంటిపెట్టుకొని ఉండే భాగం) కాండంగా పెరిగే కోరకాలు కూడా వస్తాయి. ఈ కోరకాలనే శాఖీయ కోరకాలు అంటారు.

❍ ఒక కోరకం చిన్న కాండభాగాన్ని, దానిని చుట్టుకొని, కప్పబడి ఉండే అపరిపక్వ పత్రాలను కలిగి ఉంటాయి. శాఖీయ కోరకాలు కూడా క్రొత్త మొక్కలను ఏర్పరుస్తాయి.

❍ తాజా బంగాళాదుంపను భూతద్దం సహాయంలో దానిపై గల మచ్చలను పరిశీలిస్తే, వాటిలో మొగ్గ(ల)ను కనుగొనవచ్చు. ఈ మచ్చలనే 'కన్నులు' అంటారు.



కన్నుల నుండి మొలకెత్తుతున్న బంగాళదుంప మొక్క

❍ ప్రతి ముక్కలోనూ ఒక కన్ను ఉండే విధంగా బంగాళదుంపలను కొన్ని ముక్కలుగా వేసి, ఆ ముక్కలను నేలలో పాతి, కొద్ది రోజుల పాటు క్రమం తప్పకుండా నీరు పోసినట్లయితే వాని స్థానంలో క్రొత్త బంగాళదుంప మొక్కలను మనం చూడవచ్చు.

❍ రణపాల (ఆకుల నుండి మొలకెత్తే మొక్క) పత్రం అంచులలో మొగ్గలను కలిగి ఉంటుంది. ఈ మొక్క ఆకు తడి నేలలో పడినట్లయితే ఒక్కో మొగ్గ మొలకెత్తి ఒక కొత్త మొక్కను ఏర్పరుస్తుంది.



అంచుల యందు మొగ్గలు కలిగి ఉన్న రణపాల

❍ కొన్ని మొక్కల వేర్లు కూడా క్రొత్త మొక్కలను ఇస్తాయి. ఉదా : చిలకడదుంప, డాలియా


❍ కాక్టస్ వంటి మొక్కల భాగాలు తల్లి మొక్క నుండి విడిపోయి, నేలలో పడిపోయినట్లయితే, అవి క్రొత్త మొక్కలుగా పెరుగుతాయి.

**కోరకీభవనం : బడ్డింగ్**

❍ కేవలం సూక్ష్మదర్శిని ద్వారా మాత్రమే చూడగల అతిచిన్న జీవులైన ఈస్ట్‌లకు పోషకాలు సమృద్ధిగా అందినట్లయితే, ఇవి కొద్దికాలంలో వృద్ధి చెంది, తమ సంఖ్యను పెంచుకుంటాయి.

❍ ఈస్ట్ ఒక ఏకకణ జీవి.

❍ ఈస్ట్ కణం నుండి బయటకు వచ్చే చిన్న బల్బు వంటి నిర్మాణాన్ని కోరకం (మొగ్గ) అంటారు. కోరకం క్రమేపీ పెరిగి, తల్లి కణం నుండి విడిపోయి, క్రొత్త కణంగా ఏర్పడుతుంది.




కోరకీ భవనం ద్వారా ఈస్ట్‌లో ప్రత్యుత్పత్తి


❍ హైడ్రాలో కూడా కోరకీభవనం ద్వారా అలైంగిక ప్రత్యుత్పత్తి జరుగుతుంది.

**ముక్కలవటం : (ఫ్రాగ్మెంటేషన్)**

❍ చెరువులు లేదా నీటి కుంటలలో ఆకుపచ్చని రంగులో జిగటతో కూడిన తెల్లవంటి వాటిని శైవలాలు (ఆల్గే) అంటారు.

❍ నీరు, పోషకాలు అందుబాటులో ఉన్నపుడు, శైవలాలు పెరిగి ముక్కలవడం విధానం ద్వారా వాటి సంఖ్య పెంచుకుంటాయి.

❍ శైవలం రెండు లేదా ఎక్కువ ముక్కలుగా విడిపోతుంది. ఈ ముక్కలను క్రొత్త జీవులుగా పెరుగుతాయి. ఈ విధానం అలాగే సాగి, అతికొద్ది సమయంలోనే చెరువులో ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమిస్తాయి.





స్పైరోగైరా (ఒక శైవలం) ముక్కలవడం

**సిద్ధజాల సిద్ధబీజాల ఉత్పత్తి (స్పోర్ ఫార్మేషన్) :**

❍ రొట్టె ముక్కపై ఉండే శిలీంధ్రాలు గాలిలో ఉండే సిద్ధజాల నుండి పెరుగుతాయని మనకు తెలుసు.

❍ సిద్ధబీజాలు గాలిలో తేలుతూ ఉంటాయి. అవి చాలా తేలికగా ఉండటం వలన అవి సుదూర ప్రాంతాలకు ప్రయాణిస్తాయి.




❍ ఈ సిద్ధబీజాలు అలైంగిక ప్రత్యుత్పత్తి నిర్మాణాలు. ప్రతికూల పరిస్థితులైన అత్యధిక ఉష్ణోగ్రత, తక్కువ ఆర్ద్రతలను తట్టుకోవటం కోసం ప్రతి సిద్ధబీజం చుట్టూ ఒక దృఢమైన కవచం కలిగి ఉంటుంది. అందువల్లనే అవి చాలాకాలం వరకు జీవిస్తాయి.

❍ నాచు మరియు ఫెర్న్ వంటి మొక్కలు కూడా సిద్ధబీజాల ద్వారా ప్రత్యుత్పత్తి జరుపుకుంటాయి.

**లైంగిక ప్రత్యుత్పత్తి (సెక్స్యువల్ రిప్రొడక్షన్) :**

**పుష్పాలు మొక్కలలో ప్రత్యుత్పత్తి భాగాలు :-**


❍ మొక్కలు లైంగిక ప్రత్యుత్పత్తి ఫలితంగా విత్తనాలను ఉత్పత్తి చేస్తాయి.

❍ మొక్కలలో పుష్పంలో ప్రధానంగా నాలుగు భాగాలు ఉంటాయి.

1. **రక్షక పత్రావళి :-** రక్షక పత్రాల సముదాయం, ఇవి రక్షణకు తోడ్పడుతాయి.
2. **ఆకర్షక పత్రావళి :-** ఆకర్షణ పత్రాల గుంపు, కీటకాలను ఆకర్షణకు తోడ్పడుతాయి.
3. **కేసరావళి :-** కేసరాల గుంపు, మొక్కలలో పురుష ప్రత్యుత్పత్తి అవయవం.
4. **అండకోశం :-** మొక్కలలో స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవం. దీనిలో నాలుగు భాగాలుంటాయి. అవి అండాశయం, అండాలు, కీలము, కీలాగ్రం.

❍ కేసరావళి గాని, అండకోశం గాని ఏదో ఒకటి మాత్రమే కలిగి ఉన్న పుష్పాలను 'ఏకలింగ పుష్పాలు' అని అంటారు.

ఉదా:- బొప్పాయి, మొక్కజొన్న, దోసకాయ.




ఎ. కేసరం బి. అండకోశం

**ప్రత్యుత్పత్తి భాగాలు**

❍ కేసరావళి, అండకోశం రెండూ కలిగి ఉన్న పుష్పాలను 'ద్విలింగ పుష్పాలు' అని అంటారు.

ఉదా:- ఆవాలు, గులాబీ, పెట్యూనియా.

❍ పురుష మరియు స్త్రీ ఏకలింగ పుష్పాలు ఒకే మొక్కపై ఉండవచ్చు. లేదా వేరువేరు మొక్కలపై ఉండవచ్చు.


❍ పరాగకోశం పరాగ రేణువులను కలిగి ఉండి, పురుష సంయోగబీజాలను ఉత్పత్తి చేస్తుంది.

**పరాగ సంపర్కం : (పాలినేషన్)**

❍ ఒక పుష్పంలోని పరాగ కోశం నుండి పరాగరేణువులు కీలాగ్రానికి బదిలీ చెందడాన్ని 'పరాగ సంపర్కం' అని అంటారు.

**పరాగ సంపర్కం రెండు రకాలు :**

1. ఆత్మపరాగ సంపర్కం (సెల్ఫ్ పాలినేషన్)
2. పరపరాగ సంపర్కం (క్రాస్-పాలినేషన్)




**పుష్పంలో పరాగ సంపర్కం**

1. **ఆత్మపరాగ సంపర్కం :-** ఒక పుష్పంలోని పరాగ రేణువులు అదే పుష్పంలోని లేదా అదే మొక్కలోని మరొక పుష్పంలోని కీలాగ్రాన్ని చేరినట్లయితే దానిని 'ఆత్మపరాగ సంపర్కం' అని అంటారు.

ఉదా :-బఠాణి


2. **పరపరాగ సంపర్కం :-** ఒక పుష్పంలోని పరాగ రేణువులు అదేరకమైన వేరొక పుష్పంలోని కీలాగ్రాన్ని చేరడాన్ని 'పరపరాగ సంపర్కం' అని అంటారు.

ఉదా: మందార, వంగ, టోమాటో

పరాగ సంపర్కం రెండు రకాలు.

**ఫలదీకరణం : (ఫెర్టిలైజేషన్)**

❍ సంయోగ బీజాల సంయోగ ఫలితంగా ఏర్పడే కణాన్ని సంయుక్త బీజం అంటారు. పురుష స్త్రీ సంయోగ బీజ కణాలు (సంయుక్త బీజం ఏర్పడటం కోసం) సంయోగం చెందడాన్ని 'ఫలదీకరణం' అంటారు. ఇందులో రెండు జనక జీవులు పాల్గొంటాయి. సంయుక్త బీజం పిండంగా అభివృద్ధి చెందుతుంది.




**ఫలాలు, విత్తనాలు ఏర్పడుట :**

**(ఫ్రూట్స్ & సీడ్స్ ఫార్మేషన్)**

❍ ఫలదీకరణ అనంతరం పుష్పంలోని అండాశయం ఫలంగా పెరిగి, ఇతర పుష్ప భాగాలు అన్నీ రాలిపోతాయి.

❍ పరిపక్వం చెందిన అండాశయమే ఫలం.

❍ అండాశయములోని అండాలే విత్తనాలుగా అభివృద్ధి చెందుతాయి.

❍ విత్తనం ఒక రక్షక కవచంతో కూడిన పిండాన్ని కలిగి ఉంటుంది.

❍ ఆపిల్ మరియు నారింజ వంటి ఫలాలు కండ కలిగి, రసంతో ఉంటాయి. బాదం మరియు వాల్‌నట్ వంటిఫలాలు ధృడంగా ఉంటాయి.

(to be continued....)



D.SaiSree Reddy
Faculty




# కరెంట్ అఫైర్స్




## ఆంధ్రప్రదేశ్

- తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్–తెలంగాణ మధ్య గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమై 50 ఏళ్లు గడిచాయి. గోదావరి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12727 / 12728 ) ఉమ్మడి రాష్ట్రంలో విశాఖపట్నం, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు సాగిస్తు వస్తుంది .
- నాగార్జునసాగర్ నుంచి 5 టీఎంసీల నీటిని ఏపీ వినియోగించుకునేందుకు కేఆర్ఎంబీ అంగీకరించింది.
- చెమట ద్వారా మధుమేహాన్ని నిర్ధారించే ఎలక్ట్రో కెమికల్ పరికరాన్ని ఏపీలోని ఏలూరు జిల్లాకు చెందిన శాస్త్ర వేత్త పూసా చిరంజీవి శ్రీనివాసరావు కనుగొనగా, దానికి ఇండియన్ పేటెంట్ అథారిటీ పేటెంట్ హక్కులు కల్పించింది.
- ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం బాపనపల్లి సమీపంలోని పొలాల్లో ఓ రాయి పై 8వ శతాబ్దపు కాలం నాటి తెలుగు అక్షరాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ శాసనంలో మకరధ్వజ అను బిరుదును కలిగిన శ్రీ త్రిపురాంతకుడు అనే రాజు ఈ ప్రాంతాన్ని పాలించినప్పుడు రాయించినట్టుగా భావిస్తున్నారు. కైలాస భగవంతుడిగా కీర్తించబడిన శ్రీ ఉమరవెయిధీశ్వర దేవుడికి దండియమ్మ అను ఆమె "పన్నాస" అనే భూమి, ఇంటిని బహుమతిగా ఇచ్చినట్లు ఈ శాసనంలో రాసి ఉంది.
- ఆంధ్ర కశ్మీర్ లంబసింగికి సమీపంలోని కృష్ణాపురం పైన్ తోటల్లో అటవీశాఖ అధికారులు ఎకో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు.
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు.
- ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా లో నెలకొల్పిన జాతీయ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాల అకాడమీ (నాసిన్)ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతిపెద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించింది. 18.18 ఎకరాల స్థలంలో 206 అడుగుల ఎత్తులో 81 అడుగుల వేదిక మీద, 125 అడుగులతో అన్ని ఆధునిక హంగులతో కూడిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. స్మృతి వనం నిర్మాణాన్ని AP ఇండస్ట్రీస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన KPC ప్రాజెక్ట్స్ లిమిటెడ్ విగ్రహ నిర్మాణం చేపట్టింది. నోయిడాలోని డిజైన్ అసోసియేట్స్ డిజైన్లను తయారు చేసింది. స్మృతి వనంలో DR BR అంబేద్కర్



ఎక్స్‌పీరియన్స్ సెంటర్, 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్, ఫుడ్ కోర్ట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, మ్యూజికల్ ఫౌంటెన్, లాంగ్ వాక్ వేస్‌తో తీర్చిదిద్దింది. కాల చక్ర మహా మండప భవనం లోపల విగ్ర హం క్రింద అంబే డ్కర్ జీవిత విశేషాలు తెలిపే కేంద్రం అభివృద్ధి చేశారు.

- కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరుస్తున్న బాలిక పెండ్యాల లక్ష్మీ ప్రియ (14) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అందుకుంది.
- గాజు గ్లాస్ గుర్తును జనసేన పార్టీకే కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించింది.
- గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. తెలంగాణకు చెందిన ఐదుగురు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెం దిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి పద్మశ్రీ అవార్డులకు ఎంపిక య్యారు.
- శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు కృష్ణా యాజమాన్య బోర్డు కేబీఆర్ఎంబీకి అప్పగిస్తూ ఏపీ, తెలంగాణ అంగీకరించాయి.
- ఇండో–పసిఫిక్ రీజియన్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా నిలవడానికి సర్వే నౌక 'ఐఎన్ఎస్ సంధాయక్'



ఉపయోగపడుతుందని రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కోల్‌కతాలో తయారుచేసిన ఈ నౌకను విశాఖపట్నం నేవల్ డాక్ యార్డులో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. 'సంధాయక్' అంటే ప్రత్యేక పరిశోధక శక్తి అని అర్థం. పోర్టులు, హార్బర్లు, తీరప్రాంతాలు, లోతైన సముద్రాల గుండా నౌకలు ప్రయాణిం చడానికి అనువైన, సురక్షితమైన మార్గాలను సూచిం చడం దీని విధి. సముద్రం కిందన ఉండే కొత్త అంశాలను హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా వెలుగులోకి తీసుకువస్తుంది. నౌకలు ప్రయాణించే మార్గంలో ఎక్కడైనా అడ్డంకులు ఉన్నట్టయితే అప్రమత్తం చేస్తుంది.

- శ్రీశైలం క్షేత్రంలో ఘంటా మఠం జీర్ణోద్ధరణ పనులు సందర్భంగా విజయనగరం రాజుల కాలం నాటి తామ్ర శాసనాలు లభ్యమయ్యాయి. ఈ శాసనాలు విజయనగర రాజు సంగమ వంశానికి చెందిన మూడో విరూపాక్షుడి కాలానికి చెందిన శక సంవత్సరం 1395లో విజయ సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం 13వ తిథిన అంటే ప్రస్తుతం అనుసరిస్తున్న కేలండర్ ప్రకారం 1473వ సంవత్సరం మార్చి 12 శుక్రవారం నాడు రాయించినట్లు తెలుస్తోంది. ఈ శాసనాలు సంస్కృత, కన్నడ, నాగరి లిపిలో ఉన్నాయి.
- తిరుమల ఆస్థాన మండపంలో వేంకటేశ్వర ధార్మికసదస్సు ప్రారంభమైంది.
- ఇంగ్లండ్‌తో విశాఖపట్నంలో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ డబుల్ సెంచరీ చేశాడు. చిన్నవయసు లోనే డబుల్ సెంచరీ (22 ఏళ్లకే) చేసిన మూడో భారతక్రికెటర్‌గా యశస్వీ రికార్డు సృష్టించాడు.
- కర్ణాటక సంగీత పితామహులు పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా జరిగాయి.
- 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86, 389 కోట్లతో ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ.2,30,110కోట్లు రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంగా పేర్కొంది. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51శాతం ద్రవ్య లోటు, జీఎస్ డీపీలో రెవెన్యూలోటు 1.56 శాతంగా ఉంది.
- విశాఖ ఆర్కే బీచ్ లో నావికాదళ విన్యాసం మిలాన్ 2024 ను ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించారు. దాదాపు యాభై స్నేహపూర్వక దేశాలు, ఇరవై యుద్ధ నౌకలతో పాటు సముద్ర గస్తీ విమానాలు ఫ్లాగ్‌షిప్‌లో పాల్గొంటున్నాయి.
- ఇన్‌శాట్–3 డీఎస్ అనే కొత్త వెదర్ శాటిలైట్‌ను భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో) విజయవంతంగా ప్రయోగించింది. 2275 కిలోల బరువు గల ఈ ఉపగ్రహాన్ని ఎస్ఎల్‌వీ–ఎఫ్ 14 రాకె ట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ నుంచి దీన్ని ఇస్రో (ISRO) ప్రయోగించింది.
- ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం మండలం వెంకటాద్రి పాలెంలో విజయనగర రాజుల కాలంలో రాసిన శాసనం వెలుగులోకి వచ్చింది. వెంకటాద్రి పాలెంలో విజయ నగర రాజుల కాలంలో నిర్మించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయానికి సంబంధించినదిగా భావిస్తున్నారు. ఈ శాసనం తెలుగులో రాయబడి ఉంది. వెంకటాద్రిపాలెం గ్రామం నుంచి సంగం వెళ్ళే రహదారిలో ఈ శాసనాన్ని గుర్తించారు. 1482లో ఈ శాసనం లిఖించినట్టు భావిస్తున్నారు. రామరాయదేవ మహారాజు తన తల్లిదండ్రుల తరపున కంచుకుంట్ల తిప్పాబట్టు అనే వ్యక్తికి ఈ గ్రామ సమీపంలో ఉన్న శింగవరం గ్రామాన్ని కానుకగా అందించినట్లు శాసనంలో రాసి ఉంది.
- తిరుపతి ఆవిర్భావ వేడుకను టీటీడీ ఘనంగా నిర్వహించింది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ 1130వ సంవత్సరం ఫిబ్రవరి 24న తిరుపతి నగరం ఆవిర్భవించిందని తెలిపారు. భగవద్ రామానుజా చార్యులు తిరుపతిలో ఆ రోజున గోవిందరాజస్వామి వారిని ప్రతిష్ఠించి, కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించి, నాలుగు మాడ వీధుల నిర్మాణం ప్రారంభించారు. తొలుత ' గోవింద రాజ పట్టణం'గా, తరువాత 'రామానుజపురం'గా పిలిచేవారని, 13వ శతాబ్దం ప్రారంభం నుంచి తిరుపతిగా పిలుస్తున్నారని చెప్పారు.
- ప్రధాని నరేంద్ర మోదీ తిరుపతిలో జిల్లాలో నెలకొల్పిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఐసర్ ప్రాంగణాలను ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ని కూడా ప్రారంభించారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ ని జాతికి అంకితమిచ్చారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా వీటిని ప్రారంభించారు.
- ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పూర్తయింది ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మొత్తం ఆస్తిలో ఏపీకి 58.32%, తెలంగాణకు 41.68% చెందే విధంగా రెండు రాష్ట్రాలు పరస్పరం ఆంగీకరించాయి
- నెలవారీ తలసరి వినియోగ వ్యయం(ఎంపీసీఈ) 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో పట్టణ ప్రాంతాల్లో రూ.6,782(జాతీయ స్థాయిలో 15వ స్థానం) ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4,870(జాతీయ స్థాయిలో 11వ స్థానం)గా ఉంది. తెలంగాణలో ఈ వ్యయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,802గా ఉండగా పట్టణ ప్రాంతాల్లో రూ.8,158గా ఉన్నట్టు జాతీయ గణాంక సర్వే కార్యాలయం నిర్వహించిన 'గృహ వినియోగ వ్యయ సర్వే 2022–23'లో వెల్లడైంది. జాతీయ స్థాయిలో ఈ సగటు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వరుసగా రూ.3,773, రూ.6,459గా ఉండడం గమనార్హం.
- కాకతీయుల కాలం నాటి వేయిస్తంభాల దేవాలయ కల్యాణ మండపాన్ని పునః ప్రారంభించేందుకు కేంద్ర పురావస్తుశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, వాల్తేరు డివిజన్ రైలు నెం.08504 విశాఖపట్నం–భవానిపట్నం ప్యాసింజర్‌ను పూర్తిగా మహిళా సిబ్బంది తో నడిపింది.
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి బృందం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఐక్యరాజ్య సమితి నాయకులు అరకు కాఫీని, భారత నారీ శక్తిని ప్రశంసించారు.
- మేదరమెట్ల వద్ద ఎమర్జెన్సీ రన్ వేపై ఎయిర్ ఫోర్స్





అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. విపత్తుల సమయంలో వినియోగించేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మేదరమెట్ల, సింగరాయకొండ వద్ద రెండు ఎమర్జెన్సీ రన్ వేలను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది.

- రంగుల ప్రపంచం నుండి రాజీకీయాల్లోకి అనే పేరుతో రూపొందించిన సినీనటి, ఎమ్మెల్లే రోజా జీవిత చరిత్ర పుస్తకాన్ని భూమన కరుణాకర్ రెడ్డి, అంబటి రాంబాబు కలిసి విడుదల చేశారు.
- విజయవాడలో జన్మించి, అమెరికాలో నివాసముంటున్న గోపీచంద్ తోటకూర(30) మొట్టమొదటి సారిగా వ్యక్తి అంతరిక్షానికి వెళ్లనున్న తెలుగు వ్యక్తిగా రికార్డు సృష్టించాడు. ఎన్ఎస్–25 మిషన్ పేరుతో చేపట్టనున్న అంతరిక్ష యాత్రకు బ్లూ ఆరిజిన్ సంస్థ ఎంపిక చేసిన ఆరుగురిలో గోపీచంద్ ఒకరు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్. విజయవాడలో జన్మించిన గోపీచంద్ అమెరికాలో ఆరోనాటికల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. తర్వాత ఆయన కమర్షియల్ జెట్ పైలట్‌గా పని చేశారు.
- ప్రజాశాంతి పార్టీకి ఎన్నికల కమిషన్ కుండ గుర్తు కేటాయించింది. ఇన్నాళ్లు ఆ పార్టీకి హెలికాప్టర్ గుర్తు ఉండేది.
- సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా చిత్తూరు నగరంలో గంగజాతర మే 13, 14 తేదీల బదులు 21, 22 తేదీల్లో జరుగుతుది.
- ఆర్చరీ ప్రపంచకప్‌లో తెలుగు యువ ఆర్చర్ వెన్నెం జ్యోతిసురేఖ మూడు పసిడి పతకాలు సాధించింది. వేర్వేరు కాంపౌండ్ విభాగాల్లో భారత ఆర్చర్లు ఐదు పతకాలు సాధించారు.
- ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంటుందని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి వెల్లడించారు.
- ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని తక్షణమే బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటికీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని సీఎస్ జవహర్‌రెడ్డితో పాటు డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనాతో పాటు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదులు అందాయి.






# కరెంట్ అఫైర్స్




- తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని పెండ్యాల లక్ష్మీప్రియ రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు ఎంపికైంది.
- అయోధ్య శ్రీరామచంద్రుడికి సిరిసిల్ల నుంచి బంగారు చీరను కానుకగా పంపించారు.
- సంస్థ ఉద్యోగులతో కలిసి కంపెనీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు హైదరాబాద్ వచ్చిన విస్టెక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో సంజయ్‌షా వేడుకలలో క్రేన్ ఇనుప తీగలు తెగి మరణించారు.
- యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూర్‌లో ఏర్పాటు చేస్తున్న బొమ్మల తయారీ పార్క్ ప్రారంభానికి సిద్ధమైంది. ఇప్పటికే దేశ, విదేశాల్లోని 16 ప్రఖ్యాత కంపెనీలకు ఇందులో స్థలాలను కేటాయించారు.
- టీఎస్‌పీఎస్సీ నూతన చైర్మన్‌గా నియమితులైన మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- ప్రతి పదిలక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశం లోనే తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక తొలి స్థానంలో ఉన్నది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్ 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో, రంగారెడ్డి(349) ఆరో స్థానంలో నిలిచాయి. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ విడుదల చేసిన ఆలిండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏఐఎస్‌హెచ్‌ఈ (2021-22)నివేదిక వెల్లడించింది.
- ఖమ్మం జిల్లా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలోని రావిచెట్టు కింద గుర్తించిన విగ్రహం భక్త రామదాసుది గా భావిస్తున్నట్టు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు తెలిపారు.
- రాష్ట్రంలోని జిల్లా కోర్టులను కాగితరహితం (పేపర్‌లెస్)గా మార్చనున్నట్టు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ప్రకటించారు. 4 జిల్లా కోర్టు ల్లో ఈ-ఫైలింగ్ విధానం అమల్లోకి వస్తుందని.. వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జగిత్యాల కోర్టుల్లో ఈవిధానం ప్రారంభమవుతుందని వెల్లడించారు.
- కౌన్సిల్ ఆఫ్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషనన్స్ (సీఐఎస్సీఈ) సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హైదరాబాద్‌లోని హబ్సిగూడ రవీంద్రనగర్‌లో ఏర్పాటైంది.
- దుండిగల్ మున్సిపల్ కార్పొరే షన్ పరిధి బాచుపల్లిలోని వీఆర్ ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాల విద్యార్థి ఎం ధీరజ్‌కు ఎన్‌సీసీ జూనియర్ నేవీ క్యాటగిరీలో ప్రధానమంత్రి బంగారు పతకం సాధించాడు.
- తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్యాపరంగా ఉన్నత విద్యలో మొత్తం నమోదు 2017-18లో 14.19 లక్షలు ఉండగా, 2021- 22కు వచ్చేసరికి 15.96 లక్షలకు చేరింది. అంటే 1.77 లక్షల నమోదు పెరిగింది. పురుషుల నమోదు 7.35 లక్షల నుంచి 7.93 లక్షలకు పెరిగితే మహిళల నమోదు 6.83 లక్షల నుంచి 8.03 లక్షలకు చేరింది.
- వాహనాల నంబరు పేట్లకు సంబంధించి తెలంగాణ స్టేట్ (టీఎస్)గా ఉన్న పేరును తెలంగాణ (టీజీ)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- తెలంగాణ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం 3,30,37,113 ఓటర్లు ఉండగా వారిలో 1.64 కోట్ల మంది పురుషులు, 1.65 కోట్ల మంది మహిళలు ఉన్నారు. 7,19,104 మంది ఓటర్లను కొత్తగా చేర్చినట్టు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు.
- అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా శేరిలింగం పల్లి మరోమారు టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇక్కడ మొత్తం 7,47,726మంది ఓటర్లు ఉన్నారు. 7,12,868 ఓటర్లతో కుత్బుల్లాపూర్, 7,12,868 మంది ఓటర్లతో మేడ్చల్ వరుసగా రెండుమూడు స్థానాల్లో నిలిచాయి. ఆ తర్వాత వరుసగా ఎల్బీనగర్ (6,00, 500), రాజేంద్రనగర్ (5,99, 678) నిలిచాయి. అతి తక్కువగా భద్రాచలంలో 1,51,940 మంది ఓటర్లు ఉండగా, అశ్వారావుపేటలో 1,58,274, బెల్లం పల్లిలో 1,75,508, చెన్నూరులో 1,93,379, మంది ఓటర్లు ఉన్నారు.
- వైద్యవిద్యకు సంబంధించి నాలుగు కళాశాలలు కొడంగల్‌కు మంజూరయ్యాయి. మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీల ప్రారంభానికి అవసరమైన పాలనపరమైన అనుమ తులకు సర్కారు అనుమతి ఇచ్చింది.
- స్ట్రాంజా మెమోరియల్ బాక్సింగ్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్‌గా పోటీపడ్డ తెలంగాణ స్టార్ నిఖత్ జరీన్ ఈసారి రజత పతకంతో సరిపెట్టుకుంది. మహిళల 50 కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ నిఖత్ 2-3తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 20 ఏళ్ల సబీనా బొబొకులోవా చేతిలో ఓటమి చవిచూసింది.
- దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కాజీపేట, గుత్తి లోకో షెడ్లకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఎలక్ట్రిక్ లోకోల నిర్వహణలో ఈ రెండు లోకోషెడ్లు అత్యుత్తమ పనితీరు కనపరిచాయి.
- పంట పొలాల నుంచి వెలువడుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల (జీహెచ్‌జీ) పరిమాణాన్ని కొలిచేందుకు హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ ఓ కొలమానినిని రూపొందించింది.




- మెదక్ జిల్లా పోచారం వన్యప్రాణుల అభయారణ్యంలో ప్రపంచంలోనే అతిచిన్నదైన అడవిపిల్లి సంచరిస్తున్నదని గుర్తించారు.
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మన్‌గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా అజ్మతుల్లా హుసేన్‌ను నియమించారు.
- గ్రామపంచాయతీలో ప్రతి రెండు నెలలకొకసారి గ్రామసభ నిర్వహించాలని, గ్రామ రికార్డులన్నీ పంచాయతీ కార్యాలయంలోనే ఉంచాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.
- జెర్రి విషంలో ఔషధ గుణాలు ఉంటాయని సీసీఎంబీ పరిశోధకులు పేర్కొన్నారు.
- ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క-సారక్క మండమెలిగే పండుగను పూజారులు ఘనంగా నిర్వహించారు.
- ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో తెలంగాణ పోలీస్ ఓవరాల్ చాంపియన్ (చార్మినార్ ట్రోఫీ)గా నిలిచింది.
- సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో రైల్వేస్టేషన్(హాల్ట్) నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు భూమి పూజ చేశారు.
- హనుమకొండ జిల్లా కేంద్రం లోని ప్రసిద్ధ అగ్గలయ్య గుట్టపై శివలింగం, ఇతర చిత్రాలు ఉన్నట్టు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి వెల్లడించారు.
- ప్రపంచ అగ్రశ్రేణి విద్యాసంస్థ, హైదరాబాద్‌లోని ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బీ) దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది.
- సమ్మక్క - సారలమ్మ యుద్ధ పోరాటం, తల్లుల చరిత్ర వెయ్యేళ్లు గుర్తుండిపోయేలా శిలాశాసనం ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్ మంత్రి మంత్రి సీతక్క తెలిపారు.
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.
- హైదరాబాద్ బ్రదర్స్‌లో ఒకరైన ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు దారూరి శేషాచారి (66) కన్నుమూశారు.
- వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చెల్లాపూర్ సమీపంలో పాత రాతియుగం నాటి పనిముట్లు లభ్యమయ్యాయి.
- తెలంగాణలో మేడారం మహాజాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు.
- మాజీ మంత్రి జి చిన్నారెడ్డి తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.
- ప్రముఖ రంగస్థల కళాకారుడు కాశీభట్ల కృష్ణశాస్త్రి (77) కన్నుమూశారు.
- నిజామాబాద్‌లో కొత్తగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయ సముదాయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారు. ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.
- తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహన్ రచించిన 'గవర్నర్‌పేట టు గవర్నర్స్ హౌజ్' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర క్రమంగా తగ్గుతున్నదని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ వంటివారు జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారని, ఆ తర్వాత జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ఆ స్థాయిని కొంతవరకు నిలబెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగువారి పాత్ర కనిపించడమే లేదని, ఇది మన మనుగడకు, గుర్తింపునకు మంచి పరిణామం కాదని అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయిలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని, అదేస్థాయిలో నాయ కత్వం కూడా ఉండాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.
- హైదరాబాద్‌లోని లాడ్‌బజార్ లక్క గాజులకు భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రేషన్స్ ట్యాగ్) లభించింది.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, కిమ్స్-ఉషా ముళ్లపూడి బ్రెస్ట్ క్యాన్సర్ వ్యవసాపక డైరెక్టర్ డాక్టర్ రఘురాంకు ప్రతిష్ఠాత్మక ఇండియా-యూకే అచీవర్స్ పురస్కారం లభించింది.
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌గా డాక్టర్ జీ చిన్నారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- కాకతీయుల కాలం నాటి వేయి స్తంభాల దేవాలయ కల్యాణ మండపాన్ని పునః ప్రారంభించేందుకు కేంద్ర పురావస్తుశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.
- నిజాం రాజుపై సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో కలిపిన రోజైన సెప్టెంబర్ 17ను లిబరేషన్ డే గా కేంద్ర హెూంశాఖ గెజిట్ జారీ చేసింది.
- తెలంగాణ రాష్ట్రంలోని వాహన నంబర్లు టీజీతో మొదలయ్యాయి. ఇప్పటివరకు కొనసాగిన టీఎస్ సిరీస్‌ను రవాణా శాఖ ఆపివేసింది.
- తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం, ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళల కోసం తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా రూపొందించిన 'ట్రావెల్ సేఫ్' (టీ-సేఫ్) యాప్ ఆవిష్కరించారు.
- టీబీ నుంచి రక్షణ కోసం అభివృద్ధి చేసిన 'ఎంటీబీవ్యాక్' టీకా క్లినికల్ ట్రయల్స్‌ను ప్రారంభించినట్టు భారత్ బయోటెక్ తెలిపింది.
- తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. తమిళిసై సౌందరరాజన్ రాజీనామాతో జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్‌కు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణతో పాటు పుదుచ్చెరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా ఆయనే బాధ్యతలు నిర్వర్తిస్తారు.
- తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీలలో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) తాజా అధ్యయనంలో వెల్లడైంది. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2012-2016 మధ్య ఈ అధ్యయనం జరిగింది. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము క్యాన్సర్ బాధితుల సంఖ్య తక్కువగా ఉన్నది.
- నేల స్వభావాన్ని గుర్తించేందుకు వీలుగా ఇక్రిశాట్ పరిశోధకులు 'ప్లాస్మా ఆప్టికల్' సాయిల్ టెస్టింగ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు.
- పంటలకు నష్టం చేసే మిడతల రాకను ముందుగానే పసిగట్టే ప్రత్యేకమైన పరికరాన్ని వ్యవసాయ పరిశోధన సంస్థ ఇక్రిశాట్ అభివృద్ధి చేసింది.
- తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త పథకం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్‌ఐఎల్‌పీ)ను ప్రారంభించింది.
- రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు.
- పదకొండేండ్లకే గౌరవ డాక్టరేట్‌కు ఎంపికై కలశ నాయుడు అరుదైన గౌరవాన్ని దక్కించుకుంది. కలశ సామాజికసేవా కార్యక్రమాలను గుర్తించిన యూనైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ ఇటీవలే గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది.
- తెలంగాణ రాష్ట్రంలో తుది ఓటర్ల జాబితా ప్రకారం 3,32,16,348 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192, థర్డ్ జెండర్ వారు 2,760 మంది ఉన్నారు. దివ్యాంగులు 5,27,486 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 30-39 సంవత్సరాల వయసున్న వారు అత్యధికంగా 91 లక్షల మంది ఓటర్లు ఉండగా, 18, 19 సంవత్సరాల వయసున్న కొత్త ఓటర్లు 9.20 లక్షల మంది ఉన్నారు.
- తెలంగాణ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు ప్రకటించింది. అవి
  - మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ప్రతి నెలా రూ.2000లు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితం కానుంది. గ్యాస్ సిలెండర్ ధర 500 రూపాయలకే ఇవ్వనుంది.
  - చేయూత పథకంలో భాగంగా నెలకు 4000 రూపాయల పెన్షన్, 10 లక్షల వరకూ రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా అమలు చేయనున్నారు.
    గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా అందిస్తారు.
  - యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు అందించనున్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణముంటుంది.
  - ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ.5లక్షలు సహాయం అందించనున్నారు. ఉద్యమకారుల కుటుం బాలకు 250 చదరపు గజాల స్థలం కేటాయించ నున్నారు.
    రైతు భరోసాలో భాగంగా రైతులు, కౌలు రైతులకు ఏటా 15000 రూపాయలు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12000ఆర్థిక సహాయం అందుతుంది.


# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Missing Number

1. Find the Missing Letter?
12, 14, 26, 40, 66, ?
Ans. : 106




2. Find the missing number :
23, 42, 25, 41, 28, 39, 32, 36, 37, ?





Ans. : 32
Sol. : Alternate Numbers are following unique pattern as shown below :
First number pattern is :
23+2=25
25+3=28
28+4=32
32+5=37
Second Number pattern is :
42-1=41
41-2=39
39-3=36
36-4=32.
Hence, Ans. is 32.

3. Find the missing number :
1, 2, 3, 5, 8, 13, ......, 34
Sol. : sum of the first two numbers is third number....1+2=3
sum of the 2nd and 3rd numbers is 4th number....2+3=5
sum of the 3nd and 4th numbers is 5th number....3+5=8
sum of the 5th and 6th numbers is 7th number....8+13=21
Ans. : 24


4. Find the missing number :
2, 1, 1/2, 1/4, ......
Sol. : Fraction reducing pattern.
1/2 x 1/4=1/8

5. 0, 3, 8, 15, 24,...........





Ans. : 35
Sol. :
0+3=3
3+5=8
8+7=15
15+9=24
24+11=35

6. Find the missing Number :
664, 332, 340, 170, .........., 89
a. 85 b. 97
c. 109 d. 178
Ans. : (d) 178




Sol. :
664/2=332
332+8=340
340/2=170
170+8=178
178/2=89

7. Find the Missing number :
8, 43, 11, 41, ......, 39, 17
a. 8 b. 14
c. 43 d. 44
Ans. : 14
Sol. : Series follows alternate numbers




in a pattern.
8+3=11, 11+3=14, 14+3=17
43-2=41, 41-2=39.

8. Find the missing Number :
20, 20, 17, 17, 14, 14, 11, ....., ......
a. 11,9 b. 9,11
c. 8,11 d. 11,8
Ans. : (d) 11,8
Sol. : Series follows adding 0 and subtracting 3 alternatively to the numbers as shown below
20+0=20
20-3=17
17+0=17
17-3=14
14-3=11
11+0=11
11-3=8

9. 12,3,4,30,5,6,......, 7,8
a. 48 b. 66
c. 54 d. 56
Ans. : 56
Sol. : In the given series, First number is the multiple of 2nd and 3rd number.
12=3x4
like wise, 4th number is the multiple of 5th and 6th number.
30=5x6
So, The answer is the multiplicaiton of 7x8. That is 56.
Ans. : (d)

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli



# కరెంట్ అఫైర్స్

- తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి హానికరమైన గుట్కాను నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు గుట్కా తయారీ, అమ్మకాలపై నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మే 24 నుంచి ఏడాది కాలం పాటు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి.
- మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణకొత్తపల్లిలో సంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కాకతీయ శాసనాన్ని కనుగొన్నారు.
- సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో చాళుక్యుల కాలం నాటి వీరగల్లు విగ్రహాన్ని గుర్తించినట్టు పరి శోధకుడు రెడ్డిరత్నాకర్‌రెడ్డి తెలిపారు.
- రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలోని ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని సబ్ అర్బన్ తెలంగాణగా, ట్రిపుల్ ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా అభివృద్ధి చేస్తామని వివరించారు
- ఇక్రిశాట్ డైరెక్టర్‌గా రామ్‌కుమార్ రామస్వామి నియమితులయ్యారు.
- నిజామాబాద్ జిల్లా యువ రచయిత రమేశ్ కార్తీక్ నాయక్(26)కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింది.
- తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది ప్రసూతి మరణాలు తగ్గినట్టు వైద్యారోగ్యశాఖ తెలిపింది. 2022-23లో 340 మరణాలు నమోదుకాగా, 2023-24లో 260కి తగ్గినట్టు తెలిపింది.
- సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలో జైన చౌముఖి శిల్పం లభించింది.
- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును పొడిగించారు.
- జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరులో వీరగల్లు విగ్రహాన్ని గుర్తించారు.
- సింగరేణి సీఎండీ బలరాంనాయక్‌కు ప్రతిష్టాత్మక గ్రీన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు లభించింది. ఆయన సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమేగాకుండా తానే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారు.



- కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌గా అతుల్‌జైన్‌ను నియమిస్తూ కేంద్ర జలశక్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు.
- ఎయిర్ ఇండియా సంస్థ తన ప్రయాణికుల కోసం అందించే ఇన్‌ఫ్లైట్ మ్యాగజైన్ 'నమస్తే ఏఐ'లో తెలంగాణకు చెందిన మాలావత్ పూర్ణ చోటు దక్కించుకున్నది. 13 ఏళ్ల వయసులోనే పూర్ణ 2014లో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి రికార్డు సృష్టించింది.
- యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించే 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించారు.
- తెలంగాణ గవర్నర్‌గా త్రిపుర మాజీ ఉప ముఖ్య మంత్రి జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు.
- వర్గల్‌లోని ప్రసిద్ధ సరస్వతీ క్షేత్రంలో పూర్వయుగ సంస్కృతులను తెలిపే రాతిచిత్రాల తావులు ఉన్నట్టు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు హరగోపాల్ తెలిపారు.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బయోలాజికల్-ఈ లిమిటెడ్ నోవెల్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ టైప్ 2 కి ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు లభించింది.
- హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నూతన పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు.
- దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో అమృత్‌భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా తెలంగాణలో 38 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు
- రాష్ట్రంలో రెండో రాజధానిగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు
- సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- తెలంగాణలో 4,73,838 మంది యువ ఓటర్లు కొత్తగా నమోదయ్యారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈసారి కొత్తగా సుమారు 8 లక్షల మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు
- తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం అయ్యింది. అన్ని క్యాటగిరీల్లో కలిపి మొత్తం 243 కులాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
- తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి వెన్నెలను ప్రభుత్వం నియమించింది.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.
- తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీసీఎం కేసీఆర్ తప్పుబట్టారు.
- హైదరాబాద్‌లోని కిమ్స్-ఉషాలక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టికి అమెరికన్ సర్జికల్ అసోసియేషన్ వాషింగ్టన్ డీసీలో గౌరవ ఫెలోషిప్‌ను ప్రదానం చేసింది. ఒక విదేశీ సర్జన్‌కు ఏఎస్ఏ అందించే అత్యుత్తమ గుర్తింపు ఈ ఫెలోషిప్. 144ఏళ్ల చరిత్రలో దక్షిణాసియా నుంచి ఈ అత్యున్నత గౌరవాన్ని పొందిన మూడో సర్జన్ రఘురామ్ కావడం విశేషం.
- సిద్దిపేట జిల్లా ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లిలో జైన చౌముఖి శిల్పం లభించింది.

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం


**డిసెంబరు 30 - జనవరి 5**

- అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్(100) అమెరికాలో జార్జియా రాష్ట్రంలోని ఆయన స్వస్థలం ప్లెయిన్స్ పట్టణంలో తుది శ్వాస విడిచారు. కార్టర్ 1977 నుంచి 1981 వరకు అమెరికా 39వ అధ్యక్షుడిగా పనిచేశారు.
- హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్ చైనాను వణికిస్తున్నది. గత ఐదేళ్ల కిందట వచ్చిన కొవిడ్ తరహాలోనే కొత్త వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్నది.
- యుద్ధనికి సన్నద్ధంగా ఉండాలని సైన్యానికి బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సలహాదారు మహమ్మద్ యూనస్ పిలుపునిచ్చారు.
- క్వాంటం స్కేప్ వ్యవస్థాపకుడు, మాజీ సీఈవో జగ్దీప్‌సింగ్ ప్రపంచంలోనే అత్యధిక వేతనం పొందు తున్న వ్యక్తిగా వార్తల్లోకెక్కారు. ఆయన ఏడాది కాలానికి రూ.17,500 కోట్లు ఆర్జించారు. అనగా రోజుకు రూ.43 కోట్ల చొప్పున అందుకున్నారు.
- లద్ధాఖ్ నుంచి ఆక్రమించిన అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని రెండు కొత్త కౌంటీలుగా ఏర్పాటు చేస్తూ చైనా తీసుకున్న నిర్ణయంపై భారత్ నిరసన తెలిపింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరుగాంచిన 116 ఏళ్ల వయసున్న జపాన్‌కు చెందిన టొమికో ఇటూకా డిసెంబరు 29న కన్నుమూశారు.
- అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ గా రిపబ్లికన్ పార్టీకి చెందిన మైక్ జాన్సన్ మరోసారి ఎన్నికయ్యారు.
- స్విట్జర్లాండ్ బురఖా ధరించటాన్ని నిషేధించింది.
- ఇస్కాన్ మాజీ నేత చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిలు మంజూరు చేసేందుకు బంగ్లాదేశ్ కోర్టు తిరస్కరించింది.
- బంగ బంధుగా పేరొందిన మాజీ ప్రధాని షేక్ హాసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్‌కు ఉన్న జాతిపిత గౌరవ బిరుదును బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తొలగించింది.
- బోర్డర్-గవాస్కర్(బీజీటీ) సిరీస్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా 3-1తో ఘన విజయం సాధించింది. బోలాండ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 32 వికెట్లు తీసిన బుమ్రాకు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి. ఈ విజయంతో ఆస్ట్రేలియా వరుసగా రెండోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది.

## రాష్ట్రీయం

**డిసెంబరు 30 - జనవరి 5**

- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) పేర్కొన్నది.
- గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జనవరి 8 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నట్లు జీజీయూ చాన్స్‌లర్ కేవీవీ సత్యనారాయణరాజు తెలిపారు.
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగు నీరందించే డిండి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో పూర్తి చేయాలనని నిర్ణయించారు.
- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు.




- ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభ మయ్యాయి. ఇవి మూడురోజుల పాటు జరుగుతాయి.
- హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ డైరెక్టర్‌గా డాక్టర్ భారతి కులకర్ణి నియమితులయ్యారు.

## జాతీయం

**డిసెంబరు 30 - జనవరి 5**

- భారత అంతరిక్ష పరిశోధక సంస్థ(ఇస్రో) చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక స్పేడెక్స్(స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్) లో మొదటి దశ విజయవంతమైంది.
- తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెన్నైలో సింధూ నాగరికత శతాబ్ది ఉత్సవాల సదస్సును ప్రారంభించారు. సింధూ నాగరికత, తమిళనాడు మధ్య చాలా సంబంధాలున్నాయని స్టాలిన్ తెలిపారు. ఇండస్ వ్యాలీ స్క్రిప్ట్‌లను డీకోడ్ చేసి సరిగా అర్థం చేసుకునే వారికి ఒక మిలియన్ అమెరికా డాలర్లు (సుమారు రూ. 8.5 కోట్లు) ఇస్తామని అన్నారు.
- రీలోకేటబుల్ రోబోటిక్ మానిప్యులేటర్-టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ (RRM-TD)ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది. దీంతో ఇస్రో అంతరిక్షంలోకి పంపిన మొదటి రోబోటిక్ చెయ్యి విజయవంతమైంది.




- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గత నెల 30న ప్రయోగించిన పీఎస్4-ఆర్బిటాల్ ఎక్స్‌పెరిమెంట్ మాడ్యూల్ (పీఓఈఎం)లో బొబ్బర గింజలు (కౌపీ సీడ్స్) మొలకెత్తాయి.
- భారత అణు కార్యక్రమ నిర్మాత 1974, 1998లో నిర్వహించిన అణు పరీక్షలలో కీలక పాత్ర పోషించిన రాజగోపాల చిదంబరం కన్ను మూశారు.



- ఒడిశాలోని నయాగఢ్ అడవుల్లో అరుదైన మెలానిస్టిక్ చిరుతపులి కనిపించింది.
- చైనాలో వ్యాపిస్తున్న హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ పట్ల ఆందోళన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య సంస్థ డైరెక్టర్ తెలిపారు.
- ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మణిపూర్ గవర్నర్‌గా అజయ్ కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం చేశారు.
- రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఐఐటీ గువాహటి పరిశోధకులు ఇంజెక్ట్ చేయగల హైడ్రోజెల్‌ను ఆవిష్కరించారు.
- 1901 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరంగా 2024 కొత్త రికార్డును సృష్టించింది.
- భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా భువనేశ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.
- దేశంలో మొట్టమొదటి గాజు వంతెన తమిళనాడులో ప్రారంభమైంది.
- సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా వితుల్ కుమార్ నియమితులయ్యారు.
- ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న మహా కుంభమేళాకు 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నారు.
- సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.
- సామాజిక జీవనంలో మతవిద్వేషం గల దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజా నివేదిక వెల్లడించింది.
- గ్రామీణ భారత్ మహోత్సవ్ 2025 ఉత్సవాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభించారు.
- పుదుకోట జిల్లా ఇల్లూపూర్ తాలూకా పిలిప్పట్టి గ్రామంలో చోళుల కాలం నాటి శిలాశాసనం బయల్పడింది.
- 'ఇండియన్ మీడియా వర్క్స్' సంస్థ దివంగత నటుడు విజయకాంత్‌కు 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' అవార్డు ప్రదానం చేసింది.

# జాతీయ క్రీడా అవార్డులు 2024



- యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాతీయ క్రీడా అవార్డులు 2024 సంవత్సరానికి ప్రకటించింది. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ప్రోత్సహించడానికి జాతీయ క్రీడా అవార్డులను ప్రతి సంవత్సరం అందజేస్తారు. 17 జనవరి 2025 రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు భారత రాష్ట్రపతి ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. వీటి వివరాలు...

**మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు 2024**

- 'మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు' గత నాలుగు సంవత్సరాల కాలంలో క్రీడా రంగంలో అద్భుతమైన మరియు అత్యుత్తమ ప్రదర్శన కోసం అందించబడుతుంది. 2024 అవార్డుల వివరాలు...

| క్రీడాకారుని పేరు | క్రీడ |
|---|---|
| 1. గుకేష్ డి | చదరంగం |
| 2. హర్మన్‌ప్రీత్ సింగ్ | హాకీ |
| 3. ప్రవీణ్ కుమార్ | పారా-అథ్లెటిక్స్ |
| 4. మను భాకర్ | షూటింగ్ |

**అర్జున అవార్డులు-2024**

- 'అర్జున అవార్డు క్రీడలు మరియు ఆటలలో గత నాలుగు సంవత్సరాల కాలంలో అత్యుత్తమ ప్రదర్శన' మరియు నాయకత్వ లక్షణాలు, క్రీడాస్ఫూర్తి మరియు క్రమశిక్షణ వంటి లక్షణాలను ప్రదర్శించినందుకు ఇవ్వబడుతుంది. 2024 అవార్డుల వివరాలు...

| క్రీడాకారుని పేరు | | క్రీడ |
|---|---|---|
| జ్యోతి యర్రాజి | - | అథ్లెటిక్స్ |
| అన్నూ రాణి | - | అథ్లెటిక్స్ |
| నీతూ | - | బాక్సింగ్ |
| సావీటీ | - | బాక్సింగ్ |
| వంటికా అగర్వాల్ | - | చదరంగం |
| సలీమా టెటే | - | హాకీ |
| అభిషేక్ | - | హాకీ |
| సంజయ్ | - | హాకీ |
| జర్మన్‌ప్రీత్ సింగ్ | - | హాకీ |
| సుఖజీత్ సింగ్ | - | హాకీ |
| రాకేష్ కుమార్ | - | పారా విలువిద్య |
| ప్రీతి పాల్ | - | పారా-అథ్లెటిక్స్ |
| జీవన్‌జీ దీప్తి | - | పారా-అథ్లెటిక్స్ |
| అజిత్ సింగ్ | - | పారా-అథ్లెటిక్స్ |
| సచిన్ సర్జేరావు ఖిలారీ | - | పారా-అథ్లెటిక్స్ |
| ధరంబీర్ | - | పారా-అథ్లెటిక్స్ |
| ప్రణవ్ సూర్మ | - | పారా-అథ్లెటిక్స్ |
| హెచ్ హొకాటో సెమా | - | పారా-అథ్లెటిక్స్ |
| సిమ్రాన్ | - | పారా-అథ్లెటిక్స్ |
| నవదీప్ | - | పారా-అథ్లెటిక్స్ |
| నితీష్ కుమార్ | - | పారా-బ్యాడ్మింటన్ |
| తులసిమతి మురుగేశన్ | - | పారా-బ్యాడ్మింటన్ |
| నిత్య శ్రీ సుమతి శివన్ | - | పారా-బ్యాడ్మింటన్ |
| మనీషా రామదాస్ | - | పారా-బ్యాడ్మింటన్ |
| శ్రీ కపిల్ పర్మార్ | - | పారా-జూడో |
| మోనా అగర్వాల్ | - | పారా-షూటింగ్ |
| రుబీనా ఫ్రాన్సిస్ | - | పారా-షూటింగ్ |
| స్వప్నిల్ సురేష్ కుసలే | - | షూటింగ్ |
| సరబ్జోత్ సింగ్ | - | షూటింగ్ |
| అభయ్ సింగ్ | - | స్క్వాష్ |
| సజన్ ప్రకాష్ | - | స్విమ్మింగ్ |
| అమన్ | - | రెజ్లింగ్ |




**అర్జున అవార్డులు (జీవితకాలం)**

- అర్జున అవార్డు (జీవితకాలం) వారి ప్రదర్శన ద్వారా క్రీడలకు సహకరించిన క్రీడాకారులను సత్కరించడం మరియు ప్రోత్సహించడం మరియు క్రియాశీల క్రీడా జీవితం నుండి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా క్రీడల ప్రోత్సాహానికి దోహదపడటం కోసం ఇవ్వబడుతుంది.

| క్రీడాకారుని పేరు | క్రమశిక్షణ |
|---|---|
| సుచా సింగ్ | అథ్లెటిక్స్ |
| మురళీకాంత్ రాజారాం పేట్కర్ | పారా-స్విమ్మింగ్ |

**ద్రోణాచార్య అవార్డు - 2024**

- 'స్పోర్ట్స్ మరియు గేమ్స్‌లో అత్యుత్తమ కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డు' అనేది స్థిరమైన ప్రాతిపదికన అత్యుత్తమ మరియు ప్రతిభావంతులైన పనిని చేసినందుకు మరియు క్రీడాకారులు అంతర్జాతీయ ఈవెంట్‌లలో రాణించేలా చేసినందుకు కోచ్‌లకు ఇవ్వబడుతుంది.

సుభాష్ రాణా - పారా-షూటింగ్
దీపాలి దేశ్‌పాండే - షూటింగ్
సందీప్ సాంగ్వాన్ - హాకీ

**జీవితకాలం వర్గం:**

ఎస్ మురళీధరన్ - బ్యాడ్మింటన్
అర్మాండో ఆగ్నెలో కొలాకో - ఫుట్బాల్

**రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారం**

ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీ 2024:**

1. చండీగఢ్ విశ్వవిద్యాలయం
2. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, 1వ రన్నరప్ యూనివర్సిటీ
3. గురునానక్ దేవ్ యూనివర్సిటీ, అమృత్సర్, 2 వ రన్నరప్ విశ్వవిద్యాలయం

- ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్‌లో మొత్తం అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విశ్వవిద్యాలయానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రోఫీ ఇవ్వబడుతుంది.